W W W.EPAPER.MAHADAILY.COM

ANN తెలుగు

# మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

17-9-2025



కొత్తగూడెం విమానాశ్రయానికి

# కదలిక

## ఢిల్లీలో మంత్రి తుమ్మల

కొత్తగూడెం, మహా: కొత్తగూడెం విమానాశ్రయానికి కదలిక వచ్చింది. రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంగళవారం ఢిల్లీలో కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి రామ్మోహన్ నాయుడును కలిసి కొత్తగూడెం విమానాశ్రయంపై చర్చించారు. కొత్తగూడెం విమానాశ్రయానికి సానుకూల అడుగులు పడుతున్నాయని, దసరాకు శుభవార్త వింటారంటూ మహా పత్రికలో ప్రత్యేక కథనం ప్రచురితమైన విషయం విదితమే. మంగళవారం ఆ దిశగా సానుకూల సంకేతం కనిపించింది.






# టార్గెట్ పొంగులేటి

భద్రాద్రి సమావేశంలో కేటీఆర్ నిప్పులు

త్వరలో భద్రాచలంలో కేటీఆర్ టూర్

రాష్ట్ర రెవెన్యూశాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ టార్గెట్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కీలక హోదాలో పనిచేస్తూ.. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క బీఆర్ఎస్ ఎమ్మెల్యేను కూడా అసెంబ్లీ గేటు తాకనివ్వ నని చెప్పిన పొంగులేటి అన్నంత పనీ చేశారు. తర్వాత ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం లోనూ అత్యంత కీలక బాధ్యతల్లో ఉండి.. బీఆర్ఎస్ నేతలపై సమయం చిక్కినపుడల్లా ఘాటు విమర్శలు చేస్తున్నారు. ఇపుడు ఒక్కసారిగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పొంగులేటి టార్గెట్‌గా విమర్శల డోసు పెంచారు. ఎలా గెలుస్తావో చూస్తా అంటూ సవాల్ విసరడం ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయాల్లో సంచలనంగా మారింది.

### పొంగులేటి టార్గెట్‌గా చక్రబంధం

పొంగులేటి లక్కీ లాటరీలో పడ్డాడని, తంతే గారెల బుట్టలో పడ్డాడని, అడ్డిమారి గుడ్డిదెబ్బలో గెలిచాడంటూ కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దీనిపై పొంగు లేటి అనుచరులు ఘాటుగా కౌంటర్లిస్తున్నారు. రానున్న రోజుల్లో పొంగులేటి టార్గెట్‌గా చక్రబంధం బిగించాలన్న వ్యూహంతో బీఆర్ఎస్ ఉన్నట్లు కనబడుతోంది.



ఖమ్మం బ్యూరో, మహా



## ఇదే ఐక్యత.. అదే జోరు

కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని భజన మందిర్ దేవాలయం పక్కన ఉన్న శ్రీ రామచంద్ర బాలుర ఉన్నత పాఠశాలలో 9091 బ్యాచ్ లో 10వ తరగతి చదువుకున్న విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం అత్యంత వైభవంగా సందడిగా లక్ష్మీదేవిపల్లి మండలం చాతకొండ గ్రామ పంచాయతీ పరిధిలోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో జరిగింది. పూర్వ విద్యార్థులు కలుసుకొని ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకున్నారు.

08



## గిరిజనలకు వైద్యం అందించాలి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు జిల్లా వైద్య ఆరోగ్య అధికారిగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ సైదులు మంగళవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే పాయంకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు.

03

మహా పత్రిక



## ఆటో యూనియన్ అధ్యక్షుడుగా మాతంగి రత్నం

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 16 మహా :** భైరవునిపల్లి అడ్డా ఆటోయూనియన్ అధ్యక్షుడు గా మాతంగి రత్నం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో మంగళవారం జరిగిన ఆటో యూనియన్ సమావేశంలో నూతన కార్యవర్గం ను ఎన్నుకున్నారు. కమిటి అధ్యక్షుడు గా మాతంగి రత్నం, ఉపాధ్యాక్షుడు గా అలవాల నరసింహారావు, కార్యదర్శి గా పోలంపల్లి గోపి, ప్రధాన కార్యదర్శి గా మాతంగి రాజేందర్, కోశాధికారిగా దున్న ప్రసాద్, గౌరవ సలహాదారుడు గోపి ఉపేందర్రావు లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడారు...ఆటో యూనియన్ సమస్యలను సాధించేందుక ఐక్యంగా ముందుకు సాగాలని సూచించారు. ప్రతీ ఆటో కార్మికుడు యూనియన్ నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆటో యూనియన్ – ప్రతినిధులు పాల్గొన్నారు.

## క్రీడలను ప్రోత్సాహిస్తున్న ప్రభుత్వం



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 16 మహా:** క్రీడలను తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సాహిస్తుందని కాంగ్రెస్ మండల నాయకులు గుండా బ్రహ్మం పేర్కొన్నారు. మండల కేంద్రంలోని గౌతమి పాఠశాల విద్యార్థులకు దసరా సందర్భంగా విద్యార్థులకు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అందించిన క్రీడా కిట్స్ ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణించాలని సూచించారు. విద్యార్థుల ప్రతిభ ను వెలికితీసేందుకు అవసరమైన పోటీలకు మంత్రి శ్రీనివాసరెడ్డి సహకరిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం తో పాటు ట్రస్టు ద్వారా క్రీడలను ప్రోత్సాహిస్తున్నారని అన్నారు. గ్రామీణ స్థాయి నుంచి 'జాతీయ స్థాయి వరకు క్రీడాకారులుగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు మంత్రి కి రుణపడి ఉన్నట్లు వారు తెలిపారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు వెంకన్న, కొండబాల రాంబాబు, అనంతు సత్యనారాయణ, కైలాసపు వెంకటేశ్వర్లు, మోర మల్లయ్య, బండి కరుణాకర్, వెంకటేష్, చంద్రగానీ విజయ్, గౌతమి పాఠశాల ప్రిన్సిపాల్ కనపర్తి నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు చక్రి. శ్రావణ్ పాల్గొన్నారు.

## పుట్టిన ప్రతీ బిడ్డకు పోషక ఆహారం అందించాలి



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 16 మహా :** పుట్టిన ప్రతీ బిడ్డకు పోషక ఆహారం ను అందించాలని ఏసీడీపీవో జె.రత్నకుమారి సూచించారు. మండలం లోని రాజేశ్వరపురం రైతు వేదిక లో కూసుమంచి, నేలకొండపల్లి మండలాలకు చెందిన అంగన్వాడీ టీచర్ల కు మూడు రోజుల పాటు శిక్షణ శిభిరం ను నిర్వహించారు. మంగళవారం ఆమె ప్రారంభించారు. పుట్టిన బిడ్డ కు మంచి పోషక ఆహారం చాలా అవసరం అన్నారు. బాల్య దశలోనే బిడ్డకు సరైన ఆహారం, విద్యా అభివృద్ధి అవకాశాలు కల్పించాలని సూచించారు. ప్రతీ బిడ్డ సమగ్రంగా ఎదగాలంటే మన వంతు కృషి చాలా అవసరమని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో అందించే పథకాల గురించి ప్రతీ ఒక్కరికి వివరించాలని సూచించారు.

# ఉపాధి కూలీల పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించాలి

- వ్యవసాయ కూలీలకు 12 వేల రూపాయలు ఆర్థిక సాయాన్ని అందించాలి
- వ్యవసాయ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి పెదపాక మల్లేశ్వరరావు డిమాండ్



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 16 మహా:** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు ప్రభుత్వం చెల్లించాల్సిన ఏప్రిల్, మే, జూన్ నెలల పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి పెదపాక మల్లేశ్వరరావు డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని భైరవునిపల్లి గ్రామంలో ఉపాధి కూలీలు, వ్యవసాయ కార్మికులు, గ్రామస్తులు ఎదుర్కొంటున్న సమస్యలపై సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యదర్శికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు నెలలుగా ఉపాధి హామీ బిల్లులు పెండింగ్లో ఉండడంతో వ్యవసాయ కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలలో భాగంగా వ్యవసాయ కార్మికులకు ఇచ్చిన ఏడాదికి 12 వేల రూపాయల ఆర్థిక సాయం, మహిళలకు 2500 రూపాయల పంపిణీ వంటి హామీని తక్షణమే అమలు చేయాలని కోరారు. గ్రామంలో పారిశుధ్య లోపంతో ప్రజలు సీజనల్ వ్యాధులకు గురై అవస్థలు పడుతున్నారన్నారు. వర్షాలకు సైడ్ డ్రైన్లలో చెత్తాచెదారం పేరుకుపోయి కంపు కొడుతూ ఈగలు దోమలకు ఆవాసాలుగా మారుతున్నాయన్నారు. తక్షణమే అధికారులు స్పందించి గ్రామంలో పారిశుధ్య పనులు చేపట్టాలని, రోడ్లపై నిలిచిన మురుగు నీటిని తొలగించాలని, సైడ్ డ్రైన్ లలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని శుభ్రం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ప్రసాద్, జానీమియా, నారాయణ, సామేలు, అన్నపూర్ణ, కృపావతి, లక్ష్మీ పాల్గొన్నారు.



## దుప్పిని రక్షించిన సింగరేణి సెక్యూరిటీ

**సత్తుపల్లి, సెప్టెంబర్ 16: మహా:** నీలాద్రి అర్బన్ పార్క్ ఆవాసాన్ని వీడి జనావాసాల్లోకి వచ్చిన జింకను కుక్కలు వేటాడాయి.ప్రాణాలు కాపాడుకునే ప్రయత్నంలో జింక జే.వి.ఆర్ ఓ.సి మెయిన్ గేట్ ప్రాంతానికి చేరింది.అక్కడ విధుల్లో ఉన్న సెక్యూరిటీ సిబ్బంది జింకపై దాడి చేస్తున్న కుక్కలను తరిమి కొట్టి జింక ప్రాణాలు రక్షించారు.అనంతరం జింకకు ప్రథమ చికిత్స నిర్వహించి ఫారెస్ట్ సిబ్బందికి సమాచారం అందించారు.అటవీ శాఖ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని ప్రథమ చికిత్స అనంతరం జింకను తమ వాహనంలో ఎక్కించుకొని అర్బన్ పార్క్ అడవి ప్రాంతంలో వదిలేశారు.జింకను కుక్కల బారి నుండి విడిపించిన వారిలో యాక్టింగ్ జూనియర్ ఇన్స్పెక్టర్ బందెల విజేందర్, జోసెఫ్, బాజిత్, సుధాకర్, అయ్యప్ప,ప్రభాకర్,రామకృష్ణ తదితరులు ఉన్నారు.

# గిరిజనలకు వైద్యం అందించాలి

## ఎమ్మెల్యే పాయంను మర్యాదపూర్వకంగా కలిసిన డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ సైదులు

**మణుగూరు, మహా :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు జిల్లా వైద్య ఆరోగ్య అధికారిగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ సైదులు మంగళవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే పాయంకు పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మారుమూల ఆదివాసి, గిరిజన ప్రాంతాల ప్రజలకు సమాన వైద్యసేవలు అందేలా కృషి చేయాలని సూచించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య వైద్య సౌకర్యాల్లో లోటు లేకుండా చూడాలని, ప్రజలకు ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్య పథకాల ఫలాలు తప్పకుండా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నేడు మంత్రి పర్యటన విజయవంతం చేయండి

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 16 మహా:** రాష్ట్ర రెవిన్యూ, గృహా నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం మండలం లో పర్యటించనున్నారని కాంగ్రెస్ నాయకులు రావెళ్ల కృష్ణారావు తెలిపారు. మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు... మండలం లోని మోటాపురం లో సాయంత్రం 4.15 నిమిషాలకు అంతర్గత రహదారుల నిర్మాణం కు శంఖుస్థాపన చేయనున్నారు. 4.45. నిమిషాలకు రాజేశ్వరపురం అంతర్గత సీసీ రోడ్లు, 5.15 కు కొత్తకొత్తూరు లో సీసీ రోడ్ల కు శంకుస్థాపన, కల్యాణి లక్ష్మి చెక్కులను పంపిణీ చేయున్నారని తెలిపారు.



బైరవునిపల్లి క్రాస్ రోడ్డు నుంచి బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. అనంతరం నేలకొండపల్లి లో సెంట్రల్ లైటింగ్ ను ప్రారంభిస్తారని తెలిపారు. కావునా అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## జాన్ వెస్లీ చేసిన క్రీడా సేవలకు ఎఐటియుసి ఘన సన్మానం

**మణుగూరు, మహా :** సింగరేణి క్రీడా విభాగానికి విశేష సేవలు అందిస్తున్న సేవలకు గాను స్పోర్ట్స్ సూపర్వైజర్ జాన్ వెస్లీని మంగళవారం ఇల్లందు ఏరియా ఏఐటియుసి బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మణుగూరు ఏరియాలోని సిఈఆర్ క్లబ్‌లో ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో జాన్ వెస్లీని పూలమాలలు, పుష్పగుచ్చాలు, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఇల్లందు బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్ మాట్లాడుతూ, జాన్ వెస్లీ సుదీర్ఘకాలంగా సింగరేణి క్రీడా విభాగానికి విశేష సేవలు అందిస్తూ అనేకమంది క్రీడాకారులను తీర్చిదిద్దారన్నారు. వెస్లీ ఆధ్వర్యంలో సింగరేణి తరఫున కోల్ ఇండియాతో పాటు ప్రజా రంగ సంస్థల్లో పలు విజయాలు సాధించామని గుర్తుచేశారు. అంకితభావం, ప్రతిభ, క్రమశిక్షణ, క్రీడాస్ఫూర్తి కలిగిన జాన్ వెస్లీని సింగరేణి క్రీడాకారులు స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మణుగూరు ఏరియా కమిటీ సభ్యుడు ఆవుల నాగరాజు, ఇల్లందు ఫిట్ కార్యదర్శులు నూనె శ్రీనివాస్, బానోత్ బాలాజీ, ఎండి షబ్బీర్, రాకేష్ ప్రవీణ్ కుమార్, కామరాజు, గూడూరు కృష్ణ, ఆర్. శ్రీనివాస్, ఆడేపు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## ఐదో రోజుకు డైలీ వేజ్ వర్కర్లు సమ్మె

**టేకులపల్లి - మహా :** మంగళవారం టేకులపల్లి మండల పరిధిలో కోయ గూడెం ఆశ్రమ పాఠశాల వర్కర్లు చేస్తున్న రిలే దీక్ష 5వ రోజు చేరుకున్న సందర్భంగా ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎట్టి ప్రశాంత్ సంపూర్ణ మద్దతు తెలిపి, మాట్లాడుతూ... వర్కర్లకు ఇప్పుడు చెల్లిస్తున్న విదంగానే జిల్లా కలెక్టర్ కనీస వేతనాల సర్క్యులర్ ప్రకారం యధావిధిగా వేతనాలు చెల్లించాలి, కాలంలో 2021 జూన్ 15 న ఆర్థిక శాఖ విడుదల చేసిన జి.ఒ 64 ను అమలు చేయాలని మౌఖిక ఆదేశాలు జారీ చేసారని , దీని ఫలితంగా వర్కర్ల వేతనాలు బాగా తగ్గుతున్నాయని, జి.ఓ.64 నిలిపివేయాలని ఆయన కోరారు. అదేవిధంగా 212 జి.ఒ ను సవరించి 2014 నాటికి 5 సంవత్సరాల సర్వీస్ వున్న వారందరిని



పర్మి నెంట్ చేస్తూ, మిగిలిన వర్కర్లకి టైంస్కేల్ ఇవ్వాలి జీఓ నెం. 64తో భారీగా వేతనాలు తగ్గిపోయి కార్మికుల జీవితాలు బారంగా మారాయి . పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచవలసిన ప్రభుత్వం అందుకు విరుద్ధంగా 2021లో బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన జీఓ నెం.64ను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయటం వలన కార్మికుల వేతనాలు నెలకు 4 వేల నుండి 16 వేలవరకు తగ్గుతున్నాయి,ఈ పద్ధతి సరి కాదు, ఔట్సోర్సింగ్ విదానం రద్దు , పెండింగ్ వేతనాలు చెల్లించుటకు ట్రేజరీలకు తగు ఆదేశాలు ఇవ్వాలి గత సమ్మె కాలపు వేతనాలు చెల్లించాలి, కొత్త మెనూ వల్ల పెరిగిన పనిభారానికి అనుకుణంగా కార్మికుల సంఖ్యను పెంచాలి, పూర్తికాలం పనిచేస్తున్న కార్మికులకు పూర్తి వేతనాలు చెల్లించాలి, మరణించిన కార్మికుల కుటుంబసభ్యులను డైలీవేజ్ వర్కర్లుగా నియమించాలి, విద్యార్థులతో పాటు కార్మికులకు కూడా 2 జతల యూనిఫాం ఐడి కార్డులు 10 లక్షల ప్రమాద భీమా కల్పించాలి వేతనంతో కూడిన వారాం తపు సెలవులు అమలు చేయాలని కొరారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం జిల్లా నాయకులు తోటకూరి సతీష్, భూక్య లక్ష్మణ, మెంతెన కొండలరావు, కార్మికులు నాగులు, వెంకట్రాం, ఎర్రమ్మ, ధన లక్ష్మి, శ్రీనివాస్ పాల్గొన్నారు

## మల్లారంలో ఊటవాగుకి రోడ్డు, బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి

**తల్లాడ, సెప్టెంబర్ 16 మహా:** తల్లాడ మండల పరిధిలోని మల్లవరం గ్రామంలో ఊటవాగుకు రోడ్డు, బ్రిడ్జి నిర్మాణాలు ఏర్పాటు చేయాలని గ్రామానికి చెందిన రైతు పూనాటి కృష్ణయ్య జిల్లా కలెక్టర్ అనుదీప్ కు ప్రజావాణిలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ పొలాలకు వెళ్లాలంటే రైతులు అనేక అవస్థలు పడుతున్నారని, పంటలు పండించుకునేందుకు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని రోడ్డు, బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఒక కోటి 14 లక్షల ఎస్టిమేషన్ పత్రాలను ఆయనకు అందించారు. దీనికి స్పందించిన కలెక్టర్ ఈ విషయాన్ని జిల్లా అధికారుల ద్వారా సర్వే చేసి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ



ఇచ్చినట్లు రైతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కలెక్టర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# నిరంతర సాధనతో క్రీడల్లో విజయం




**మణుగూరు, మహా :** మణుగూరు ఏరియా సింగరేణి డబ్లుపిఎస్ అండ్ జిఎ ఆధ్వర్యంలో 2025-26 సంవత్సరానికి గాను పివి కాలనీ భద్రాద్రి స్టేడియంలో మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏరియా జిఎం, డబ్ల్యూ పిఎస్ అండ్ జిఎ అధ్యక్షుడు దుర్గం రామచందర్ జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడ ప్రారంభోత్సవ సభలో మాట్లాడారు. క్రీడలు శారీరక ధృడత్వం, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని పేర్కొన్నారు. ప్రతిభావంతులైన క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు తెచ్చుకుంటారని, ఆ స్థాయికి చేరుకోవాలంటే నిరంతర సాధనతో పాటు క్రమశిక్షణ అవసరమని సూచించారు. పోటీలలో మనల్ని మనమే ఎక్కువగా అంచనా వేసుకోవడం, ప్రత్యర్థిని తక్కువగా అంచనా వేయడం అపజయానికి దారి తీస్తుందని, సమయస్ఫూర్తితో ఆడితే తప్పక విజయం వరిస్తుందని ఉద్యోగ క్రీడాకారులకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. మణుగూరు భద్రాద్రి క్రీడాంగణంలో ఇప్పటికే ఏరియా, సింగరేణి స్థాయి, కోల్ ఇండియా స్థాయి పోటీలు విజయవంతంగా నిర్వహించామని తద్వారా మణుగూరు ప్రాంతానికి కోల్ ఇండియాలో గుర్తింపు దక్కిందని గుర్తుచేశారు. ఉద్యోగ క్రీడాకారులు సింగరేణి స్థాయిలోనే కాకుండా దేశవ్యాప్త స్థాయిలోనూ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.



ఏరియాలో 500 మందికి పైగా యువకులు ఉద్యోగులుగా చేరిన నేపథ్యంలో క్రీడా అవసరాల కోసం సౌకర్యాల కల్పనకు వెనుకాడలేదని, సిఇఆర్ క్లబ్, పిసిఓఏ క్లబ్‌లలో రెండు సింథటిక్ కోర్టులు, బహిరంగ వ్యాయామశాల, సామాజిక భవనం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ ఎస్ రమేశ్, కార్మిక సంఘం నాయకులు ఐ టి యు సి బ్రాంచ్ కార్యదర్శి వై రాంగోపాల్, ఐఎన్ టియూసి ఉపాధ్యక్షుడు వి కృష్ణం రాజు, సిఎంఓఏఐ ప్రధాన కార్యదర్శి మధన్ నాయక్, శివ ప్రసాద్, డి నరేశ్, కార్యనిర్వాహక కార్యదర్శి, సహాయ క్రీడా పర్యవేక్షకుడు డి జాన్ వెస్లీ, క్రీడా సమన్వయకర్త, ఇపి మెకానిక్ వేంకటేశ్వరరావు, ఉద్యోగ క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.



## బోడు పోలీస్ స్టేషన్ సందర్శించిన డిఎస్పీ

**టేకులపల్లి - మహా :** టేకులపల్లి మండలం బోడు పోలీస్ స్టేషన్ ను ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రబాను బోడు పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ రికార్డులు, సిబ్బంది పనితీరును పరిశీలించి, వివిధ విభాగాలలో జరుగుతున్న కార్యకలాపాలపై సమీక్ష నిర్వహించారు. డీఎస్పీ మాట్లాడుతూ... పోలీసు సిబ్బంది ఎల్లప్పుడూ ప్రజల సమస్యలను శీఘ్రంగా పరిష్కరించాలనీ, స్టేషన్ పరిధిలో శాంతి భద్రతలను కాపాడే క్రమంలో మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, ఫిర్యాదుదారులకు తక్షణ న్యాయం అందించాలన్నారు. నేరాలను అరికట్టేందుకు సీసీ కెమెరాలు, మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు. మహిళలు, వృద్ధులు, పిల్లల భద్రత పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించడంతో పాటు నేర నియంత్రణ, చట్ట సువ్యవస్థ పరిరక్షణలో ప్రతి ఒక్కరు కట్టుదిట్టంగా పనిచేయాలని సూచించారు. అలాగే స్టేషన్ ప్రాంగణం శుభ్రత, క్రమశిక్షణ, రికార్డుల నిర్వహణలో ఎప్పటికప్పుడు శ్రద్ధ వహించాలని డిఎస్పీ సూచించారు. ప్రజలకు న్యాయం అందించే దిశగా ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి సిఐ సత్యనారాయణ బోడు ఎస్సై శ్రీకాంత్ సిబ్బంది పాల్గొన్నారు.

## 17న నిరసన దినం జరపండి



నేడు 17న నిరసన దినం జరపాలని సిపిఐ ఎంఎల్ పార్టీ మండల కార్యదర్శి గౌరెపాటి రమేష్ మంగళవారం పత్రిక ప్రకటన లో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమికోసం, భూక్తి కోసం, వెట్టిచాకిరి నుండి విముక్తి కోసం మహత్తర తెలంగాణ గేరిల్లా సాయుద రైతాంగ పోరాటం విరోచితంగా జరిగిందని, ఈ పోరాటంలో నాలుగు వేల మంది వీరులు అమరులయ్యారని, పది లక్షల ఎకరాల భూములను ప్రజలు స్వాధీనం చేసుకొని నిరుపేదలు పంచుకున్నారని, మూడు వేల గ్రామాలలో గ్రామ స్వరాజ్యాలను నిర్మించుకున్నారని, తెలంగాణ ప్రజలను నిజాం నవాబు, రాజాకార్లు సగ భాగం దోపిడీ చేస్తే,హిందువుల పేరుతో కొనసాగిన దొరలు, భూస్వాములు, పటేల్, పట్వారిల దోపిడీ, అరాచకాలు సగ బాగానికి పైగా చేశారని, కానీ బీజేపీ, ఆర్.ఆర్.ఎస్ ఈ పోరాటాన్ని హిందూ, ముస్లిం ల మధ్య జరిగిన పోరాటంగా చరిత్రకు మసి పూసి వక్రీకరిస్తూ యువత మేధళ్ళలో విష బీజాలు నాటుతున్నారని, తెలంగాణ సాయుధ పోరాటంతో ఏమాత్రం సంబంధం లేని మతోన్మాద శక్తులు చేసే విష ప్రచారాన్ని యువత, తెలంగాణ సమాజం తిప్పికొట్టాలని అయిన పిలుపునిచ్చారు .

## ఆశ్రమ పాఠశాలల డైలీ వేజెస్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి



**టేకులపల్లి - మహా :** రాష్ట్రంలోని గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని అన్ని ఆశ్రమ పాఠశాలల్లో గత 30 సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో పనిచేస్తూ గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు సేవలు అందిస్తున్న డైలీ వేజెస్ వర్కర్ల యొక్క న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించి గత రెండు రోజులుగా చేస్తున్న సమ్మెను విరమింప చేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్)జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆశ్రమ ఉన్నత పాఠశాల గంగారంలోని సమ్మె శిబిరాన్ని సందర్శించి సంఘీభావాన్ని,మద్దతును తెలిపి,సమ్మె శిబిరాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ! రాష్ట్రంలోని అన్ని ఆశ్రమ పాఠశాలలలో గత 30 సంవత్సరాలుగా అరకొర జీతాలతో పని చేస్తూ గిరిజన విద్యార్థిని విద్యార్థులకు సకాలంలో అన్ని సేవలు అందిస్తూ,పాఠశాలలు సజావుగా నడవడానికి నిరంతరం సేవలు అందిస్తున్న డైలీ వేజెస్ వర్కర్లను ఔట్సోర్సింగ్ వర్కర్లుగా మారుస్తూ వారి వేతనాన్ని తగ్గించడం సరైనది కాదని,వెంటనే ఔట్సోర్సింగ్ వర్కర్లుగా మారుస్తూ జారీ చేసిన ఉత్తర్వులను వెనక్కి తీసుకొని గతంలో మాదిరిగా వారికి ఇస్తున్న వేతనాలను చెల్లించాలని కోరారు. ప్రభుత్వానికి అందిస్తున్న సేవలకు గాను జీతాలను పెంచడం చూశాము,కానీ ఉన్న జీతాలను తగ్గించడం అనేది ఇప్పుడే చూస్తున్నామని,ఇది వారిని నిరుత్సాహపరచడమేనని,గతంలో ఎన్నడూ ఈ విధంగా చూడలేదని,రెగ్యులరైజ్ చేయమని డిమాండ్ చేస్తే ఈ విధంగా అవుట్సోర్సింగ్ ఉద్యోగులుగా మారుస్తూ జీతాలను తగ్గించడం సరైనది కాదని అన్నారు.



# ఫోటోగ్రాఫర్స్ ఎక్స్ పోను ఆవిష్కరించిన ఎస్ఐ వెంకటేష్

**తల్లాడ, సెప్టెంబర్ 16మహా:** తల్లాడ మండలం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ హైదరాబాదులో జరిగే ఎక్స్పోకి పోస్టర్ను తల్లాడ ఎస్సై వెంకటేష్ చేతుల మీదుగా మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి తల్లాడ మండల అధ్యక్షులు గుమ్మా రామకృష్ణ, ఆసిఫ్, గుమ్మా నరేష్, చిట్టెం రామారావు, గురజాల నారాయణరావు, కరుణాకర్ రెడ్డి, కిషోర్, గోపిశెట్టి నరేష్, తల్లాడ మండల ఫోటోగ్రాఫర్స్ పాల్గొన్నారు.

# మణుగూరు ఏరియా క్రీడా కోఆర్డినేటర్‌గా వెంకటేశ్వరరావు



**మణుగూరు, మహా :** మణుగూరు ఏరియాలో 2025–26 సంవత్సరానికి జరగబోయే క్రీడలకు సంబంధించి క్రీడా కో ఆర్డినేటర్ గా ఇపి ఫిట్టర్ చెనిగారపు వెంకటేశ్వరరావును యాజమాన్యం నియమించింది. ఈ మేరకు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. సింగరేణిలో వాలీబాల్ క్రీడాకారుడిగా రాణించిన ఆయన కోల్ ఇండియా స్థాయి వాలీబాల్ పోటీల్లో 21 సార్లు పాల్గొని పతకాలు సాధించారు. వీటితోపాటు దేశవ్యాప్తంగా నిర్వహించిన ప్రజా రంగ క్రీడా పోటీల్లో కూడా పతకాలు సాధించి సింగరేణి గౌరవాన్ని, కీర్తిని చాటారు. ఐఎన్ టియుసి ఏరియా ఉపాధ్యక్షుడు వి కృష్ణం రాజు మాట్లాడుతూ చెనిగారపు వెంకటేశ్వరరావు క్రీడా సమన్వయకర్తగా అందరి సహకారాన్ని పొంది సింగరేణి కంపెనీకి, ఐఎన్టీయూసీకి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా చెనిగారపు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి క్రీడా సమన్వయకర్తగా నియమించిన యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ నియామకానికి సహకరించిన ఏరియా ఉపాధ్యక్షుడు వి కృష్ణం రాజు, బ్రాంచ్ కార్యదర్శులు గట్టయ్య యాదవ్, అబ్దుల్ రవూఫ్, సూరపాక రాములు, అలాగే బ్రాంచ్ కమిటీకి ధన్యవాదాలు తెలిపారు.

# సోషల్ మీడియా బూత్ కోఆర్డినేటర్లు గ్రామ శాఖ అధ్యక్షులకు దిశా నిర్దేశం



**బోనకల్ మహా:** బోనకల్ మండలం జానకిపురం గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షులతో బూత్ కోఆర్డినేటర్లతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా సోషల్ మీడియా వ్యవహారాల ఇంచార్జి మాట్లాడుతూ ఈనాడు సమాజంలో మీడియా కంటే కూడా ఎక్కువగా ప్రజలకు చేరువలో సోషల్ మీడియా ఉంది. ప్రతి ఒక్కరిక చేతులో సెల్ఫోన్ ఉంటుంది. ఎక్కువగా ఫోన్ వాడుతూ ఉంటారు. కాబట్టి ఫోన్లో ఎటువంటి సమాచారం వచ్చినా ప్రజలకు తొందరగా చేరు అవుతుంది. కాబట్టి సోషల్ మీడియాఎంత ఆక్టివ్ గా ఉంటే పార్టీ కార్యక్రమాలు ప్రజల్లోకి అంత తొందరగా వెళ్తాయి. కాంగ్రెస్ పార్టీ, భట్టి విక్రమార్క చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరవేసేలా సోషల్ మీడియా కార్యకర్తలు ఒక సైనికులు గా పని చేయాలి. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యు పైడిపల్లి కిషోర్ కుమార్, జిల్లా కార్యదర్శి బంధం నాగేశ్వరరావు, మండల అధ్యక్షులు గాలి దుర్గారావు, ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు, మధిర నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చేబ్రోలు రమ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, మాజీ జెడ్పిటిసి సభ్యులు మొదుగు సుధీర్ బాబు,క్లస్టర్ ఇంచార్జీలు, గ్రామ శాఖ అధ్యక్షులు, బూత్ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు

# బిజెపి రాష్ట్ర కోశాధికారిగా దేవకి వాసుదేవరావు

- ఖమ్మం నుండి వాసుదేవరావు ప్రమాణ స్వీకారానికి భారీగా తరలివలిన భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు
- కార్యకర్తలు నాయకులు తో కలిసి భారీ ర్యాలీ
- కార్యకర్తలు, నాయకుల కోలాహలాల మధ్య దేవకి వాసుదేవరావు ప్రమాణ స్వీకారం





**ఖమ్మం సెప్టెంబర్ 16 మహా:** భాగ్యనగరంలోని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు శ్రీ నారపురాజు రామచందర్ రావు సమక్షంలో ఖమ్మం నుండి బయలుదేరి వచ్చిన వందలాది మంది కార్యకర్తలు, మండల, జిల్లా, రాష్ట్ర నాయకుల మధ్య శ్రీ దేవకి వాసుదేవరావు బిజెపి రాష్ట్ర కోశాధికారిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు నారపురాజు రామచందర్ రావు మాట్లాడుతూ దేవకి వాసుదేవ రావు పార్టీకి,సమాజానికి చేస్తున్న సేవలను మరియు అనేక సమీకరణాలను పరిగణలోకి తీసుకుని రాష్ట్ర, జాతీయ నాయకత్వం కీలకమైన బాధ్యతను అప్పగించిందన్నారు. వాసుదేవ రావు ఉన్నత విద్యావంతులు మాత్రమే కాకుండా, స్వచ్ఛంద సేవా సంస్థల ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, నిబద్ధత కలిగిన కార్యకర్తగా గుర్తింపు పొందారు. 2019లో ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసిన తరువాత నుండి జిల్లా వ్యాప్తంగా కార్యకర్తలను, నాయకులను కలుపుకొని పోతూ పార్టీ బలోపేతం కోసం కృషి చేశారు. ఆ కృషిని గుర్తించి నేడు రాష్ట్ర కోశాధికారిగా నియమించడ మైందన్నారు. ఖమ్మం జిల్లాలో పాతతరం నాయకుల నుండి నేటితరం నాయకులను కలుపుకొని పార్టీ బలోపేతానికి కృషి చేయాల ని వారు సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో, కార్పొరేషన్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ జెండాను విజయపతాకంగా ఎగరవేసే దిశగా కార్యకర్తలు ప్రతి ఒక్కరు పని చేయాలని వారు సూచించారు. అనంతరం శ్రీ దేవకి వాసుదేవరావు మాట్లాడుతూ – నాకు ఈ గౌరవనీయమైన బాధ్యతను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు నారపురాజు రామచందర్ రావు కి, జాతీయ పార్టీకి, రాష్ట్ర నాయకులు, కేంద్ర మంత్రి శ్రీ కిషన్ రెడ్డి కి, శ్రీ బండి సంజయ్ కి, జాతీయ బీసీ మోర్చా అధ్యక్షులు డా. లక్ష్మణ్ కి, ఎంపీలు, ఎమ్మెల్యేలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్ర అధ్యక్షులుగా ఉన్న లక్ష్మణ్, బండి సంజయ్, కిషన్ రెడ్డి వారి వారి సమయాలలో అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించి, రాష్ట్రంలోని 56 నియోజకవర్గాల్లో పార్టీ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడం జరిగిందని..ముఖ్యంగా 2019 నుండి నేటివరకు నాకు అండగా నిలిచిన ఖమ్మం జిల్లా నాయకులు, కార్యకర్తలకు నా కృతజ్ఞతలు. ఎల్లప్పుడూ కార్యకర్తల పక్కనే ఉంటూ, పార్టీ బలోపేతం కోసం నిరంతరం శ్రమిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు, ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర్ రావు, నున్న రవికుమార్, పుల్లారావు యాదవ్, విజయరాజు, మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరు నాగేశ్వర రావు, వెల్పుల సుధాకర్ మరియు బిజెపి మండలా అధ్యక్షులు, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కనకదుర్గ పెద్దమ్మ తల్లి ఆలయంలో దసరా నవరాత్రి ఉత్సవాలు



**మణుగూరు, మహా :** మణుగూరు పట్టణంలోని చాకలి ఐలమ్మ నగర్‌లో గత పది ఏళ్లు నిర్వహిస్తున్న దసరా నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా ఈసారి మణుగూరులో తొలిసారి తెప్పోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ ఉత్సవ కమిటీ ప్రకటించింది. ఈ మేరకు మంగళవారం ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలను పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు తన నివాసంలో ఆవిష్కరించారు. అక్టోబర్ 2వ తేదీన జరగబోయే ఈ తెప్పోత్సవానికి జిల్లాలోని మంత్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, నగర ప్రముఖులను ఆహ్వానిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. మొట్టమొదటిసారిగా మణుగూరులో నిర్వహిస్తున్న ఈ తెప్పోత్సవం విజయవంతం కావడానికి భక్తులు ధనం, వస్త్రం, ఇతర రూపాలలో సహకరించి అమ్మవారి కరుణాకటాక్షం పొందాలని కమిటీ కోరింది. ఈ కార్యక్రమంలో సభ్యులు రాపర్తి శ్రీహరి, కొమరగిరి రమేష్ కుమార్, కుమ్మరికుంట్ల సుధాకర్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# ఎస్ఎఫ్ఐ పాలేరు డివిజన్ మహాసభలను విజయవంతం చేయండి

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 16 మహా :** ఈనెల 18, 19 తేదీలలో నేలకొండపల్లి మండల కేంద్రంలో జరిగే భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ పాలేరు డివిజన్ మహాసభలను జయప్రదం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు పోనుకుల సుధాకర్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. గత కొద్ది రోజులుగా మహాసభలు జయప్రదం కోరుతూ స్థానిక ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలలో విస్తృత ప్రచారం నిర్వహించినట్లు తెలిపారు. కేరళ రాష్ట్రంలోని , తిరువనంతపురంలో 1970లో ఏర్పడిన ఎస్ఎఫ్ఐ అర్థ శతాబ్దానికి పైగా నిరంతరం విద్యారంగం, విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ఉద్యమిస్తూ అనేక ఫలితాలు సాధించిందన్నారు. హాస్టల్ విద్యార్థులకు మెస్, కాస్మెటిక్ ఛార్జీలు పెంచాలని, విద్యార్థులకు ఉచిత బస్సు పాస్ అందించాలని, నూతన విద్యా విధానం 20-20 ను రద్దు చేయాలని ఉద్యమించిందన్నారు. గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని, పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని, కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని, నాణ్యమైన భోజనాన్ని అందించాలని సంఘం ఆధ్వర్యంలో విద్యార్థి లోకం కదం తొక్కిందన్నారు. ప్రతి తరగతికి ఉపాధ్యాయుని నియమించాలని, స్కావెంజర్స్ ను నియమించాలని, ప్రతి పాఠశాల, కళాశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యంతో, భగత్ సింగ్, చేగువేరా స్ఫూర్తితో అధ్యయనం పోరాటం నినాదంతో విద్యార్థుల సమస్యల పట్ల సమరశీల పోరాటాలు నిర్వహిస్తున్న భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) దేశవ్యాప్తంగా అగ్రస్థానంలో ఉందన్నారు. ఈ మహాసభలలో ప్రస్తుత విద్యారంగం, విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై చర్చించి భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణను రూపొందించడం జరుగుతుందన్నారు. ఈ మహాసభకు విద్యార్థులు, మేధావులు, అభ్యుదయ వాదులు, ఉపాధ్యాయులు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పాలెరు డివిజన్ అధ్యక్షుడు వరుణ్ కుమార్, నేలకొండపల్లి మండల కార్యదర్శి హరీష్, జిల్లా కమిటీ సభ్యుడు బోడ వెంకట్ , డివిజన్ కమిటీ సభ్యుడు ప్రవీణ్, విద్యార్థులు పాల్గొన్నారు.





# ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

**కారేపల్లి, మహా:** కారేపల్లి మండలం మాణిక్యారం హైస్కూల్ తెలుగు ఉపాధ్యాయుడు కోవెల లక్ష్మినర్సింహా ఆచార్యులు జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా కలెక్టర్ చేతుల మీదిగా అవార్డు అందుకున్నారు. అయనను మంగళవారం హెచ్ఎం కే.కిషన్ ఆధ్వర్యంలో మాణిక్యారంలో స్కూల్‌లో ఘనంగా సన్మానించారు. కోవెల లక్ష్మినర్సింహచార్యులు తెలుగు భోధనలో చూపిన వినూత్న ఒరవడి, అంకిత భావం మిగతా ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలిచారని హెచ్ఎం కిషన్ అన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు డి.ఈర్యా గారు ,బి.నరసింహ గారు, పి.అప్పారావు గారు, ఎం.గురుమూర్తిగారు, కే.కృష్ణ రావు గారు, ఏ.నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుకసురుల బీభత్సం

**మణుగూరు, మహా :** మణుగూరు సబ్ డివిజన్ పరిధిలో ఇసుక లారీల ఉన్మాదం రోజురోజుకు పెరుగుతోంది. మంగళవారం కమలాపురం గ్రామంలోని ఓ విద్యుత్ స్తంభాన్ని ఇసుక లారీ ఢీకొనగా అది విరిగిపోయింది. దీంతో గ్రామమంతా చీకటిలో మాయమైపోయింది. గత సంఘటనలో తోపాటు ఈరోజు జరిగిన ఈ సంఘటనతో గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇసుక లారీలతో ప్రజలకు ప్రాణ సంకటంగా మారిన అధికారులు చర్యలు చేపట్టకపోవడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధిక ఇసుక లోడ్లతో దూసుకెళ్తున్న లారీలతో రహదారులు పూర్తిగా ధ్వంసమై పోయాయి. దీంతో గోదావరి పరివాహక ప్రాంతాలు ఇసుక రవాణా కొనసాగే రహదారుల వెంట ఉన్న గ్రామాలకు ఆర్టీసీ పల్లె వెలుగు బస్సుతో సహా ప్రైవేటు పాఠశాలల బస్సులు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నియంత్రణ లేని ఇసుక లారీల రాకపోకల కారణంగా రవాణా సౌకర్యం ఇబ్బందిగా మారడంతో చిన్నపిల్లలు స్కూల్‌కి ఐదు కిలోమీటర్ల మేర నడవాల్సి వస్తోంది. రాత్రి, పగలు లారీల మోతల గర్జనలు శబ్ద కాలుష్యాన్ని పెంచుతుండగా, తరచూ జరిగే ప్రమాదాలతో ప్రజలు తీవ్ర భయాందోళనలో ఉన్నారు. పల్లెవెలుగు బస్సులు కూడా గ్రామాల్లోకి రాకుండా వెనుతిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రజల సమస్యలు గాలిలో ఎగిరిపోతున్న రాజకీయ నాయకులు మౌనం వహించడం, అధికారులు తగిన చర్యలు తీసుకోవకపోవడం ప్రజల్లో తీవ్ర అసహనాన్ని రేపుతోంది. ఇసుక మాఫియాల ఇష్ట రాజ్యాంగ మారిన రవాణా వల్ల రహదారులు ధ్వంసమవుతున్నాయి, విద్యుత్ స్తంభాలు కూలిపోతున్నాయి, పల్లెల్లో చీకటి ఆవహిస్తోంది%ా% అయినా అధికారులకూ, రాజకీయ నాయకులకూ పట్టనట్టుందని గ్రామస్తులు తీవ్రంగా విమర్శించారు. ఇప్పటికైనా రెవెన్యూ పోలీస్ శాఖలు తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# పల్లెలో లోపించిన పారిశుధ్యం

**కారేపల్లి, మహా:** పల్లెలో పారిశుధ్యం లోపించిన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సీపీఐ(ఎం) వైరా డివిజన్ సభ్యులు ఉసిరికాయలపల్లి మాజీ సర్పంచ్ బానోత్ బన్సీలాల్ అన్నారు. మంగళవారం ఉసిరికాయలపల్లి గ్రామపంచాయతీలో సీపీఐ(ఎం) సర్వే నిర్వహించింది. బురద మయంగా మారిన అంతర్గత రహదారులతో అవస్థలు పడుతున్నారని, సైడ్ డ్రైనేజీలు లేక రోడ్లపైనే నీళ్లు నిలిచి దోమలకు నిలయాలుగా మారాయన్నారు. దసరా వస్తున్న సందర్భంగా లక్షలాది మంది కోటమైసమ్మ జాతరకు వస్తారని, ఆ సందర్భంగా గ్రామంలో ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టటానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో బీచింగ్ పౌడర్, దోమల మందు పిచికారిచేయాలని, వీధి లైట్లు ఏర్పాటు చేయాలని, జాతరకు ఆర్టీసీ బస్ సౌకర్యం కల్పించాలని, కోటమైసమ్మ ఆర్చీ నుండి సీతారాంపురం వరకు రోడ్డు ఇరువైపుల తుప్పలు, చెట్లు తొలగించాలని కోరుతూ కార్యదర్శి బీ.నిరంజన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సర్వేకు బీఆర్ఎస్ గ్రామశాఖ సంఘీభావం ప్రకటించి సర్వేలో పాల్గన్నారు. ఈకార్యక్రమంలో దాసరి మల్లయ్య, తేజావత్ చందర్, దాసరి సైదులు, పచ్చిపాల నరసయ్య, బానోత్ నాగేంద్రబాబు, టిఆర్ఎస్ నాయకులు జాల సాంబ, బోడ వీరాలాల్, పఋథ్వి, బాలు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం



**కారేపల్లి, మహా:** కారేపల్లి మండలం మాణిక్యారం హైస్కూల్ తెలుగు ఉపాధ్యాయుడు కోవెల లక్ష్మినర్సింహా ఆచార్యులు జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా కలెక్టర్ చేతుల మీదిగా అవార్డు అందుకున్నారు. అయనను మంగళవారం హెచ్ఎం కే.కిషన్ ఆధ్వర్యంలో మాణిక్యారంలో స్కూల్‌లో ఘనంగా సన్మానించారు. కోవెల లక్ష్మినర్సింహచార్యులు తెలుగు భోధనలో చూపిన వినూత్న ఒరవడి, అంకిత భావం మిగతా ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలిచారని హెచ్ఎం కిషన్ అన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు డి.ఈర్యా గారు ,బి.నరసింహ గారు, పి.అప్పారావు గారు, ఎం.గురుమూర్తిగారు, కే.కృష్ణ రావు గారు, ఏ.నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వ నిర్లక్ష్యం

**కారేపల్లి, మహా:** గిరిజన సంక్షేమ శాఖలో పని చేస్తున్న ఉపాధ్యాయుల సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి బానోత్ రాందాస్ విమర్శించారు. మంగళవారం కారేపల్లి లో జరిగిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలపై తాత్సర్యం చేస్తుందన్నారు. ఉపాధ్యాయుల సమస్యలపై మంత్రులకు, గిరిజన సంక్షేమ శాఖా కమీషనర్ కార్యాలయంలో విన్నవించినా ఎలాంటి స్పందన లేక పోవటం విచారకరమన్నారు. దీంతో పోరాటాలతోనే ఉపాధ్యాయుల సమస్యలకు పరిష్కారం అవుతాయని యూటీఎఫ్ బావిస్తుందన్నారు. దానిలో భాగంగా ఈనెల 19న గిరిజన సంక్షేమ శాఖ కమీషన్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అప్పటికి అధికారులు స్పందించి సమస్యల పరిష్కారానికి ముందుకు రాకపోతే ఆందోళనలు మరింత ఉదఅతం చేస్తామని అందుకు అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ మండల కమిటీ సభ్యులు బానోత్ సూర్య, ఫణికుమార్, నాగలక్ష్మి, నాగేశ్వరరావు, రామారావు, శివకోటి, రామకఅష్ణ, సోమయ్య చారి, నరేంద్ర, సుజాత, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు నైపుణ్యం పట్ల అవగాహన

## ఐటీసీ ప్రథమ సంస్థ కోఆర్డినేటర్ వెంకటరామ్





**జూలూరుపాడు, సెప్టెంబర్ 16, (మహా):** మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నైపుణ్య కలల పట్ల అవగాహన కార్యక్రమాన్ని ఐటిసి ప్రథమ సంస్థ కోఆర్డినేటర్ వెంకటరామ్ మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాబ్రిక్ డిజైన్, పెయింటింగ్, కిచెన్ కెమిస్ట్రీ, బొమ్మల తయారీ, సైన్స్ ప్రయోగాలు, స్టోరీ రైటింగ్ తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు చదువుతోపాటు, క్రియేటివిటీని ఎలా పెంపొందించు కోవాలి అనే విషయాలపై విద్యార్థులతో యాక్టివిటీస్ ప్రాక్టీస్ చేయించడం జరిగింది. విద్యార్థులు చదువుతూనే తమలో ఉన్న సృజనాత్మకతను, నైపుణ్యాలను, కొత్త కొత్త ఆలోచనలను పెంపొందించుకోవాలని వారు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# అతివలు చదవాలి... అందరూ ఎదగాలి



**మహా,ఎర్రుపాలెం:** కుటుంబ పరిస్థితుల కారణంగా కొందరు బాల్యవివాహం చేసుకున్నారు.. ఆర్థికవెనుకబాటుతో ఇంకొందరు చదువును అర్ధాంతరంగా ఆపేశారు.. చదువుకోవాలని ఆసక్తి ఉన్నా పిల్లల పోషణ, కుటుంబ బాధ్యతలతో సతమతమవుతున్న అతివల్లో అక్షర జ్యోతులు వెలిగించాలని తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ(టాస్) నిర్ణయించింది. పదోతరగతి, ఇంటర్ విద్యకు దూరమైన మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ఆశా కార్యకర్తల వివరాలు సేకరించాలని ఆదేశించింది. క్షేత్రస్థాయిలో అధికారులు సర్వే చేపట్టగా.. ఖమ్మం జిల్లాలో 7,306, భద్రాద్రి జిల్లాలో 2,843 మంది ఉన్నట్లు తేలింది. వీరి అర్హత ప్రకారం పదోతరగతి, ఇంటర్ విద్య చదవటానికి టాస్ అధికారులు సార్వత్రిక పాఠశాలల్లో ప్రవేశాలు కల్పిస్తున్నారు. చదువు కొనసాగిస్తే భవిష్యత్తులో కలిగే ప్రయోజనాలను వివరిస్తున్నారు. ఖమ్మం జిల్లాలో 2,176 మందికి పదోతరగతి, ఇంటర్ విద్య నేర్పించటానికి ఆయా సార్వత్రిక పాఠశాలల్లో ప్రవేశాలు కల్పించాలని టాస్ లక్ష్యాన్ని నిర్దేశించింది. ఇప్పటివరకు జిల్లా అధికారులు 165 శాతం(3,592) మందికి ప్రవేశాలు కల్పించారు. భద్రాద్రి జిల్లాలో 1,961 మందికి 719 మందికి మాత్రమే ప్రవేశాలు పొందారు. మిగిలిన లక్ష్యాన్ని చేరుకోవటానికి అధికారులు కసరత్తు చేస్తున్నారు. ‘సార్వత్రిక పదోతరగతి, ఇంటర్లో ప్రవేశాలకు అపరాధ రుసుం లేకుండా గురువారం(ఈనెల 18) వరకు గడువు ఉంది. ఈనెల 20 వరకు పదోతరగతికి రూ.100, ఇంటర్కు 200 అపరాధ రుసుం చెల్లించి ప్రవేశాలు పొందవచ్చు. అర్హులు సెలవుల్లో పది, ఇంటర్ పూర్తిచేసే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి’ అని ఉమ్మడి ఖమ్మం జిల్లా టాస్ సమన్వయకర్త కూరపాటి మంగళపతిరావు తెలిపారు. ఖమ్మం జిల్లాలో పదోతరగతి చదవని అంగన్వాడీ టీచర్లు, ఆయాలు 847 మంది, పది ఉత్తీర్ణులై ఇంటర్ చదవనివారు 974 మంది ఉన్నారు. వీరు తమ ‘విద్యార్హతను పెంచుకుంటే ఆయాలు టీచర్లుగా, టీచర్లు సూపర్వైజర్లుగా ఉద్యోగోన్నతి పొందే అవకాశం ఉంటుందని టాస్ అధికారులు స్పష్టం చేస్తున్నారు. వీరి ఉద్యోగార్హతలు పెంచటానికి ప్రత్యేక శ్రద్ధతో సార్వత్రిక విద్యలో ప్రవేశాలు కల్పిస్తున్నామని చెబుతున్నారు. ఖమ్మం జిల్లాలో 26, భద్రాద్రిలో 32 సార్వత్రిక విద్యాబోధన కేంద్రాలు ఉన్నాయి. చింతకాని, వేంసూరు మినహా మిగతా మండలాల్లో కేంద్రాలు కొనసాగుతున్నాయి. వీటిలో సెలవు రోజుల్లోనూ చదువుకునే వెసులుబాటు ఉంది.

08
FOLLOW: @ANNTELUGU
17-9-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు



# ఇదే ఐక్యత.. అదే జోరు

- శ్రీ రామచంద్ర బాలుర స్కూల్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం
- గత స్మృతులను గుర్తు చేసుకున్న విద్యార్థులు
- జోష్ గా సాగిన ఆత్మీయ వేడుక
- మనసు నిండా ఆనందోత్సవంతో రామచంద్ర విద్యార్థుల కుటుంబం







**భద్రాద్రి కొత్తగూడెం(మహా న్యూస్):** కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని భజన మందిర్ దేవాలయం పక్కన ఉన్న శ్రీ రామచంద్ర బాలుర ఉన్నత పాఠశాలలో 9091 బ్యాచ్ లో 10వ తరగతి చదువుకున్న విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం అత్యంత వైభవంగా సందడిగా లక్ష్మీదేవిపల్లి మండలం చాతకొండ గ్రామ పంచాయతీ పరిధిలోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో జరిగింది. పూర్వ విద్యార్థులు కలుసుకుకొని ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకున్నారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. అనంతరం అప్పటి విద్యా గురువులను ఘనంగా శాలువులతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ గురువులు లూసీ టీచర్, లైబ్రరీ ఉపాధ్యాయులు చారి మాట్లాడుతూ అంతంత మాత్రమే సదుపాయాలు ఉన్న నాటి రోజుల్లో చదువుకున్న విద్యార్థులు నేడు ఉన్నత స్థాయిలో ఉండడం తమకు గర్వకారణంగా ఉందన్నారు. 35 ఏళ్ళ తరువాత కూడా తమను గుర్తుంచుకుని సత్కరించడం ఎంతో సంతోషం కలిగిస్తుందన్నారు. ముఖ్యంగా ఈ ఆత్మీయ సమ్మేళనం చేసుకోవడం చాలా ఉపయోగం ఉందని మన తోటి చదువుకున్న విద్యార్థులు ఇప్పుడు ఏ స్థితిలో ఉన్నారు.. వారు ఎలా బతుకుతున్నారు.. వాళ్ళ జీవన విధానం ఏమిటి వారి పిల్లల భవిష్యత్తు ఏమిటి అనేది క్లుప్తంగా ప్రతి ఒక్కరికి ఈ పరిచయ వేదికపై అర్థమవుతుందని ఎలాంటి సమస్యలను ఒకరికొకరు పంచుకోవడం ఎవరికైనా ఆపద కలిగితే మేమంతా ఉన్నాం అనే ఒక సందేశం పంపడమే దీని ఉద్దేశం అని అదే విధంగా విద్యార్థులకు కావాల్సింది మంచి ప్రేమ ఆప్యాయత అనురాగం ఏ స్థాయిలో ఉన్న మనం కలిసి చదువుకునే రోజుల్లో కలిగిన జ్ఞాపకాలను స్మరించుకోవడం అనేది ఒక గొప్ప విషయం అన్నారు. అదేవిధంగా ప్రతి విద్యార్థికి ఇంగ్లీష్ మ్యాస్ కంప్యూటర్ ప్రధానమైనవని మెరుగైన విద్య తోటే ఆర్థిక లాభాలు ఆర్థిక వ్యవస్థ మెరుగుపడం జరుగుతుందని అన్నారు. “ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి చదువులమ్మ చెట్టు నీడలో” ఒకటి అయ్యామని ఆప్యాయత అందరు ఈ వేదికపై పలకరించుకోవడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో 9091 బ్యాచ్ నాలుగు సెక్షన్ల పూర్వ విద్యార్థులు అప్పారావు, ఎస్ కే సలీం, సత్యనారాయణ, బొడ్డు లక్ష్మీనారాయణ, గణపతి, విద్యాసాగర్, ప్రభాకర్ రెడ్డి, వేణు, నర్సింగరావు, హమాలి అప్పారావు, కృష్ణ, మెకానిక్ సత్యనారాయణ, రామ టాకీస్ శ్రీను, ముస్తఫా, యాకూబ్ పాషా, సురేష్, బీమా శ్రీధర్, ఎర్ర ఈశ్వర్, తారక్, హొటల్ శంకర్, బొమ్మ శ్రీను తదితర విద్యార్థులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా కొందరు పూర్వ విద్యార్థులు అకాల మరణం చెందగా వారికి సంతాపం తెలియజేయడం జరిగింది.